క్లుప్తంగా

పాత్రికేయుడికి పరామర్శ



పాత్రికేయుడు సురేంద్రను పరామర్శిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల రూరల్ : జడ్పీటీసీ ఎన్నికల ప్రచార సమయంలో అచ్చివెల్లి గ్రామంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని కవరేజి చేస్తున్న సాక్షి పాత్రికేయుడు సురేంద్ర ప్రమాద వశాత్తు మీద రాతిబండ పడటంతో కాలువిరిగి గాయపడ్డాడు. శుక్రవారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహరరెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌లు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన తోపాటు మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆఫీజ్, నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రసూల్, కౌన్సిలర్‌లు కోడి రమణ, మల్లి, చలపతి, పక్రుద్దీన్ తదితరులు పరామర్శించారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

పెండ్లిమర్రి : విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 12(1)(సీ) ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య కోసం అర్హత కలిగిన పిల్లలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలకు ప్రథమ తరగతిలో మిగిలిన 25 శాతం సీట్ల భర్తీ కోసం ఈ అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ప్రతి కూల పరిస్థితులు ఎదుర్కొటున్న పిల్లలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓబీసీ, ఓసీ వర్గాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు అర్హులన్నారు. ఈనెల 20వ తేదీలోగా సీఎస్ఈ.ఏపీ.జీఓవి.ఐఎన్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

నేడు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పులివెందుల టౌన్ : భాకరాపురం సమీపంలోని రింగ్‌రోడ్డులో ఉన్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ ఆలయంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం శ్రీకృష్ణుని విగ్రహానికి విశేష అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా ఆలంకరించనున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని అందించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ప్రాకారోత్సవం, విశేష నక్షత్ర హారతి, ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరన్నారు.

ఓం శాంతి భవన్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



ప్రత్యేకంగా అలంకరించిన శ్రీకృష్ణ ప్రతిమ

వేంపల్లె : వేంపల్లెలోని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారి ఓం శాంతి భవన్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు విజయా, త్రివేణి, సౌమ్య తెలిపారు. ఇందులో భాగంగా వేంపల్లెలోని ఓం శాంతి భవన్లో శ్రీకృష్ణుడిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. నిర్వాహకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతిని వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలితం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పిందని తెలిపారు. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని వివరించిందన్నారు. దుష్టశిక్షణ...శిష్ట రక్షణ...అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారన్నారు. సహజ రాజయోగంతో సహజంగా రాజులయ్యేటువంటి యోగం లభిస్తుందన్నారు. అలాగే ఆరోగ్యము, ఐశ్వర్యము, సంతోషము, సుఖములతో శాంతిమయ్య జీవితం లభిస్తుందన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు



జేసీబీ సాయంతో గుంతలు సరిచేయిస్తున్న వైఎస్సార్ సీపీ నేత వేణుగోపాల్

వేంపల్లె : పులివెందుల రోడ్డులో గుంతలమయమైన రోడ్డుకు వైసీపీ నేత రాచినేని వేణుగోపాల్ మట్టిని తొలించి మరమ్మతులు చేయించారు. రోడ్డు విస్తరణలో భాగం జరుగుతున్న రోడ్డు పనులు మధ్యలోనే ఆగి పోవడం జరిగింది. దీంతో పులివెందుల రహదారిలో ఉన్న మెయిన్ రోడ్డు గుంతలు పడటంతో పాటు వర్షపు నీరు గుంతల్లో నిల్వ ఉండటంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడేవారు. వైఎస్సార్ సీపీ నేతకు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని భాకరాపురం వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాదులు ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నూర్ బాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, వైఎస్సార్ సీపీ నాయకులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ రాముడు జెండా వందనం చేశారు.



పులివెందులలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



జమ్మలమడుగులో జాతీయ జెండా పట్టుకుని వేడుకల్లో పాల్గొన్న చిన్నారి



లింగాలలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ రమాదేవి



సింహాద్రిపురం పోలీసుస్టేషన్‌లో జెండావందనం చేస్తున్న ఎస్ఐ రవికుమార్



వేములలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ చల్లా గంగాదేవి

అనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రతిభ చూపిన వారిని గుర్తించి ప్రశంసా పత్రాలతో పాటు మున్సిపల్ పారిశుధ్య కిట్లను పంపిణీ చేశారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చిన్నయ్య, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నజీర్‌అహ్మద్, మున్సిపల్ ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ సూరినేని రామానాయుడు, ఫుడ్‌అండ్‌సైన్స్ కళాశాలలో ఆసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. వైఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని వెంకటప్ప మెమోరియల్ ఇంగ్లీష మీడియం స్కూల్‌లో హెచ్‌ఎం సారా సుహాసిని, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం శారున్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థుల వేషదారణలు ఆకట్టుకున్నాయి.

పులివెందుల రూరల్ : పట్టణంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్ వి ష్ణువర్ధన్ జాతీయ జెండాను ఎగురవేశారు. డీఎస్పీ కార్యాలయం, పోలీసు స్టేషన్, రూరల్ పోలీసుస్టేషన్‌లలో సీఐలు, ఎస్సైలు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, మోటార్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో మోటార్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఆర్‌అండ్‌బీ రోడ్డులో ఉన్న అంధుల నిరాశ్రయుల ఆశ్రమంలో వేడుకలు నిర్వహించారు

వేంపల్లెలో..

వేంపల్లె : నాలుగురోడ్ల కూడలిలో ఉన్న మక్కస్ మసీదు ఆవరణలో ఉన్న దారుల్ ఉల్మ్ మదరాసాలో జెండా వందనంను మసీదు కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్, పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషాలు చేపట్టారు. అలాగే పులివెందుల రోడ్డులోని బిస్మిల్లానగర్‌లో ఉన్న రెహమానియా మదరాసాలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు షబ్బీర్‌వలి ఎగుర వేశారు. ఉషాకిరణ్ పాఠశాలలో కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి, శ్రీ చైతన్య పాఠశాలలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, స్వామివివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపీడీఓ కార్యాలయంలో జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తాహసీల్దారు హరినాథ్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నర్సింహులు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ శివశంకర్‌రెడ్డి, ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో డైరెక్టర్ ఏపీఎస్ కుమారస్వామి గుప్త లతో పాటు ఆయా ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎంలు జెండాను ఎగుర వేయడం జరిగింది.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మంజునాథ్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మిదేవి, మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు జెండాను ఎగురవేశారు. 22 గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచులు జెండావందన కార్యక్రమం చేపట్టారు. ఎస్.పాలగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 పరిక్షల్లో మంచి ప్రతిభ కనబరచిన ముగ్గురు విద్యార్థులకు గోర్ల శ్రీకాంత్‌రెడ్డి ఒక్కొక్కరికి రూ.10 వేలు అందజేశారు.

ముద్దనూరులో..

ముద్దనూరు: అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఆయా శాఖల అధికారులు ఎగురవేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ప్రభుత్వ రిటైర్డ్ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి విద్యార్థులకు రూ. 5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు రూ.4500లు తృతీయస్థానంలోని ఇరువురు విద్యార్థులకు రూ. 4000లు రిటైర్డ్ శాస్త్రవేత్త దివాకర్‌రెడ్డి అందజేశారు. ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ నేత్ర వైద్యులు రామమునిరెడ్డి ముగ్గురు విద్యార్థులకు రూ.7వేలు, రూ.5 వేలు, రూ.3 వేలు అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి పామిడికి చెందిన ఖాదర్‌బీ 4 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.4 వేలు అందించారు.

లింగాలలో..

లింగాల : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రమాదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఈశ్వరయ్యలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, లింగాల సర్పంచ్ పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రవికుమార్ జెండా ఎగుర వేశారు. వివేకానంద హైస్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వేములలో..

వేముల : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ చల్లా గంగాదేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వేముల సచివాలయం వద్ద సిబ్బంది జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద, పోలీసు స్టేషన్ వద్ద, మండలంలోని ప్రభుత్వం పాఠశాలలు, కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

కమలాపురంలో..

కమలాపురం : పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంట మున్నవ్వెల జెండాను ఎగురవేశారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో మెజిస్ట్రేట్ మధుసూధన్‌రావు జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్‌సాదిక్, తదితరులు జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గండి భారతి, జడ్పీటీసీ సుమిత్ర, ఎంపీడీఓ కెజియా, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో తహసీల్దార్ శివరామిరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విద్యా సాగర్, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాల్లో జెండా ఎగురవేశారు. బీడీ కాలనీలోని మస్జిద్-ఏ-ఇబ్రహీంలో అన్ని మస్జిద్‌ల ఇమాంలు జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. పట్టణంలోని జడ్పీ గరల్స్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని మహబూబ 563 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచింది. మహబూబకు ప్రముఖ వైద్యులు మోహన్ రావు తన భార్య జ్ఞాపకార్థం రూ.4000 నగదు బహుమతి వితరణ చేశారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : ఎంపీడీఓ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షుడు గజ్జల వెంకటసుధాకరరెడ్డి, కొలుములపల్లెలో జాతీయ జెండాను ఎగరవేశారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలల్లో జెండాను ఎగురవేశారు. 45వ డివిజన్ కార్పొరేటర్ గుత్తిరెడ్డి అంకమ్మ, 17వ డివిజన్‌లో కార్పొరేటర్ చంద్రహాసరెడ్డి జెండాను ఎగురవేశారు. సచివాలయాలలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు జెండాను ఎగురవేశారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సుధాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మున్సిపాలిటీ, ప్రభుత్వాసుపత్రి కార్యాలయాల్లో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి జెండావందనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ పాల్గొన్నారు. అలాగే స్వచ్ఛంద సేవా సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఆర్టీపీపీ సీఈ వాసే దేవరావు జెండాను ఎగురవేశారు. జడ్పీ ఉన్నత పాఠశాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సాక్షి ఫైనాన్స్ డైరెక్టర్ యర్రంరెడ్డి ఈశ్వరరెడ్డి ఆయన సోదరుడు వీరభద్రారెడ్డి శిరీషకు రూ. 10,116 అందించారు. పాఠశాల పూర్వపు విద్యార్థి ఇమ్మానియేల్ రెండవ స్థానంలో నిలిచిన కీర్తనకు రూ.5116, సన్ రైజ్ ఫైనాన్స్ అధినేత కె.శ్రీనివాసులురెడ్డి మొదటి ఐదు స్థానాలు వచ్చిన ఐదు మందికి రూ.1116 అందించారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు విజయకుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ చంద్రశేఖర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రంతూబాషాలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. నాగలగుట్టపల్లె గ్రామీణ గ్రంథాలయం వద్ద కె.రామచంద్రారెడ్డి జెండాను ఎగురవేశారు. సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు బ్యాంకుల వద్ద మేనేజర్లు జాతీయ జెండాలను ఎగురవేశారు

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో కార్యాలయంలోఎంపీపీ వరలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనురాధ, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ సుజాతలు జాతీయ జెండాను ఎగరవేశారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలల్లో, ప్రతి పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేశారు.

వల్లూరులో..

వల్లూరు : మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు సంస్థలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో కార్యాలయం, ఎంఈవో కార్యాలయం, స్త్రీ శక్తి భవనం వద్ద మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, వైస్ ఎంపీపీ లక్ష్మిదేవి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, పిఏసీఎస్ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, ఎంఈవోలు, వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్ సీపీ నేతలు మల్లికార్జున రెడ్డి, సుబ్బారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, మురళీ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



కమలాపురంలో జాతీయ జెండా రంగుల దుస్తులు ధరించిన విద్యార్థిని ప్రశస్త



పులివెందులలో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు



వేంపల్లెలో జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీడీఓ తదితరులు



ముద్దనూరులో విద్యార్థికి బహుమతిని అందజేస్తున్న రిటైర్డ్ శాస్త్రవేత్త దివాకర్‌రెడ్డి



కమలాపుం కోర్టు ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న మెజిస్ట్రేట్ మధుసూదన్‌రావు



చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెండాను ఎగురవేస్తున్న వైద్యాధికారి



ఆర్టీపీపీలో స్వాతంత్య్ర వేడుకల్లో ఉద్యోగులు



చక్రాయపేటలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ మాధవీ బాలకృష్ణ



వల్లూరులో జండా వందనం చేస్తున్న మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి

పొలాల్లో పులి సంచరించలేదు

వేంపల్లె : స్థానిక అలిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని ఎద్దులకొండ వెనుక భాగంగా ఉన్న పంట పొలాల్లో పులి సంచరించిన ఆనవాలు లేవని కాబట్టి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ సుబ్బయ్య తెలిపారు. శుక్రవారం పట్ట పగలే స్థానిక ఎద్దుల కొండ వెనుక వైపు పంట పొలాల్లో పని చేసుకొంటున్నా సమయంలో సంచరిస్తున్న చిరుతపులిని చూసినట్లు అప్రాంతంలో ఉన్న రైతులు అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజర్ సుబ్బయ్య పర్యవేక్షణలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ షాహీన్ భానుతో కలిసి ఫారెస్టు సిబ్బంది ఎద్దుల కొండ వెనుక భాగంలో ఉన్న పంట పొలాల్లో, మామిడి తోటల్లోకి వెళ్లి అడవి జంతువుల యొక్క పాదాలను తనిఖీలు చేశారు. అలాగే మామిడి తోటల్లో పని చేసుకొంటున్నా రైతులతో చర్చించి పగలు, రాత్రి సమయంలో అడవి మృగాలు తిరిగిన అడుగులను రైతులతో కలిసి సూక్ష్మంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజర్ మాట్లాడుతూ చిరుతపులి పాద ముద్రలు కావని ఒక అడవి కుక్క (వైల్డ్ డాగ్)కి చెందినవి అన్నారు. ఎద్దుల కొండ సమీపంలో ఉన్న గ్రామస్తులు కాని, రైతులు కాని ఎటువంటి ఆందోళన పడవలసిన అవసరం లేదన్నారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో చిరుతపులి కనిపించిన ఘటనలు లేవని చెప్పారు. భవిష్యత్తులో ఏదైనా వన్యమృగం కనిపించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



పంటపొలాల్లో తనిఖీ చేస్తున్న ఫారెస్టు అధికారులు, సిబ్బంది

స్త్రీ శక్తి పథకం సర్క్యులర్ సవరించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: స్త్రీ శక్తి పథకం అమల్లో భాగంగా ఘాట్ రోడ్‌లో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణానికి అనుమతిలేదని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌ను సవరించాలని సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్ డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కడప నుంచి రాయచోటి, జమ్మలమడుగు నుంచి ముద్దనూరు, ముద్దనూరు నుంచి పులివెందుల, మైదుకూరు నుంచి బ్రహ్మంగారిమఠం వరకు ఘాట్ రోడ్డు ఉన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ రూట్‌లో వెళ్లే ఏ బస్సులోనూ మహిళలకు ఉచిత ప్రయాణం లేకపోవడం నిరాశకు గురిచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయడానికి వీలుగా చర్యలు చేపడుతున్నామని ప్రకటించి ఇపుడు నిబంధనలు పెట్టడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో దస్తగిరిరెడ్డి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామ్మోహన్

రేపు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు, వంటి ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ అవకాశాన్ని నరాల, వెన్నముక, మెదడు సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి మధ్యాహ్నం నుండి అందుబాటులో ఉంటారు. అలాగే ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నిహారికి అందుబాటులో ఉంటారన్నారు. క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్, క్యాన్సర్ రోగులను క్రమం తప్పకుండా అనుసరించడం, ఇతర క్యాన్సర్ సంబంధిత సంప్రదింపులు అందుబాటులో ఉంటాయన్నారు. ఆసుపత్రిలో నూతనంగా డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని, కిడ్నీ సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 08568 286189, 9963170177 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఉచిత బస్సు పథకం ప్రారంభం

పులివెందుల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పతకాన్ని శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పతకాన్ని తీసుకొచ్చి మహిళలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : స్థానిక పాతబస్టాండ్‌లో ఎమ్మెల్యే అదినారాయణరెడ్డి స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. ఆర్టీసీ అధికారులు పాల్గన్నారు.

నేడు నాలుగో శ్రావణ శనివారోత్సవం

చక్రాయపేట : గండిలో నేడు శ్రావణ మాసం నాలుగవ శనివారోత్సవం ఘనంగా జరుగనుందని ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, చైర్మన్ కావలి కృష్ణతేజ, పాలకమండలి సభ్యులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. కడప రిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకుడు ప్రసాద్ తెలిపారు. చక్రాయపేట ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారిణి వాణి తెలిపారు. శనివారం ఉదయం 3 గంటలకు సుప్రభాతం, మహాతిరుమంజనం, అలంకారం, విశేష నైవేద్యాలు, మహామంగళ హారతి కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఉప ప్రధాన అర్చకుడు రాజారమేష్ తెలిపారు. 4 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పిస్తామన్నారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రత ఏర్పాటు చేసినట్లు ఆర్కేవ్యాలీ సీఐ ఉలసయ్య, ఎస్ఐ రంగారావులు తెలిపారు. ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు స్వామి వారి సేవలో పాల్గొంటారని ఆయన తెలిపారు. వాహనాలను గండిలోకి అనుమతించమని అందరూ సహకరించాలని ఆయన కోరారు. వృద్ధు మహిళల కోసం అద్దాలమర్రి క్రాస్ ఇడుపులపాయ క్రాస్ వద్ద నుండి గండిలోకి ప్రవేట్ పాఠశాలల బస్సులను ఉచితంగా ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. వీఐపీ పాసులు పొందిన వారికి ఉదయం 5 నుంచి 8 వరకు సాయంత్రం 5 నుంచి 8 గంటలలోపు మాత్రమే స్వామి దర్శనానికి అనుమతి ఇస్తామన్నారు.



గండి అంజన్న

కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

వీరపునాయునిపల్లె : స్థానిక ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని కృష్ణాలయంలో, సంగాలపల్లెలోని గోశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 6 గంటల నుంచి గోమాతలకు పూజలు అనంతరం మూల మూర్తికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా ఉట్టి కొట్టు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.